క్లుప్తంగా

కూటమి వైఫల్యాలను ఎండగడదాం



మాట్లాడుతున్న కన్వీనర్ నరసింహమూర్తి

పరిగి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడమే ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి అన్నారు. మండలంలోని మోదా పంచాయతీ గ్రామాల పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా బాధ్యతలను నిర్వర్తిస్తున్న సవిత ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. బీసీ సంక్షేమశాఖ మంత్రిగా ఉంటూ కనీసం బీసీలకు పింఛన్ ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని విస్మరించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజి, ఎంపీటీసీ నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మంకుతిమ్మన కగ్గ' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు, కవులు

హిందూపురం టౌన్: పట్టణానికి చెందిన శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల ఆధ్వర్యంలో కల్లూరు జానకీ రామారావు తెలుగులోకి అనువదించిన డీవీజీ కన్నకృతి 'మంకుతిమ్మన కగ్గ' గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్, ఎంఈఓ గంగప్పకు పుస్తకావిష్కరణ చేశారు. రచయిత కల్లూరు రాఘవేంద్రరావు పుస్తక పరిచయం చేశారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన



ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న కార్మికులు

మడకశిర: ఎస్‌ఎంయూ ఆధ్వర్యంలో మడకశిర డిపోలో ఆర్టీసీ కార్మికులు ఆదివారం ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేస్తుండటాన్ని నాయకులు తప్పుబట్టారు. ఎస్‌ఎంయూ డిపో అధ్యక్షుడు రామకృష్ణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠేశ్వర ఆలయంలో మాజీ మంత్రి పూజలు



పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి జానారెడ్డి

మడకశిరరూరల్: మండల పరిధిలోని నీలకంఠాపురం దేవాలయాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రి జానారెడ్డి సందర్శించారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ సముదాయ ఆలయాలను సందర్శించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



ట్రోఫీలు, సర్టిఫికెట్లతో విద్యార్థులు

హిందూపురం: బెంగళూరులో నిర్వహించిన నేషనల్ లెవెల్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ పోటీల్లో హిందూపురం కరాటే విద్యార్థులు ప్రతిభ కనపర్చినట్లు కరాటే శిక్షకులు సెన్సేయి ఫైరోజ్ తెలిపారు. టీ.నేహ ప్రథమ స్థానం, ఎస్ ప్రవీణ్ ద్వితీయ, కె.వరాహ, శివశంకర్ ద్వితీయస్థానం, ప్రజ్ఞ, అమూల్య, కె.జి.శరణ్య, ఇషాంత్, అక్షయ్ కుమార్, వంశీ కృష్ణ తృతీయ స్థానంలో నిలిచారన్నారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహన

పావగడ: ఎన్నికల సాక్షరతా క్లబ్ ఆధ్వర్యంలో తాలూకాలోని అరసికెరె గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై ఆదివారం అవగాహన కల్పించారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ఉపయోగించి విద్యార్థుల్లో ప్రభుత్వ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు, ఓటు ప్రాధాన్యత తదితర అంశాలను వివరించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎన్నికల సిబ్బందిగా వ్యవహరించారు. ఎన్నికల అనంతరం పలువురు విద్యార్థులు మంత్రులు గా ప్రమాణ స్వీకారం చేశారు.


పత్తిపై రైతుల ఆశలు

- అనుకూలంగా మారిన వర్షాలు
- గిట్టుబాటు ధరపై రైతుల ఆందోళన

రొద్దం: ఖరీఫ్ సీజన్ పత్తి సాగు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. వర్షాలు అనుకూలించడంతో ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు పత్తి సాగు చేపట్టారు. నియోజకవర్గంలోని రొద్దం, పరిగి, సోమందేపల్లి, గోరంట్ల, పెనుకొండ మండలాల్లో పత్తి సాగు సాధారణ విస్తీర్ణం 2,669 హెక్టార్లు. ప్రస్తుతం వర్షాలు అనుకూలంగా మారడంతో కేవలం 20 రోజుల వ్యవధిలో నియోజకర్గంలోని రొద్దం, పెనుకొండ, పరిగి మండలాల్లో 600 హెక్టార్లకుపైగా కావేరి, జాదు, నవనీతి నూడువీడు, ముంగారి, నరసింహ, డబుల్‌ఫోర్, హైబీడ్, జబర్దస్త్ తదితర రకాలు చెందిన పత్తిని సాగు చేశారు. పత్తి పైరు సైతం పచ్చగా కళకళలాతుండడంతో ఈ ఏడాది అన్నివిధాలుగా కలిసి వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ప్రభుత్వ మద్దతు ధరతో ..

గతేడాది విత్తనానికి ముందే వర్షాలు అనుకూలంగా మారడంతో సబ్ డివిజన్‌లోని మండలాల్లో 600 హెక్టార్లలో వివిధ రకాలకు చెందిన పత్తి పంట సాగు చేశారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు, కూలీలు, తదితర పెట్టుబడుల రూపంలో బీటీ రకానికి ఎకరాకు రూ. 20 వేల నుంచి రూ.30 వేలు, క్రాసింగ్ పత్తికి ఎకరానికి రూ లక్ష నుంచి రూ 1.50 లక్షల వరకూ వెచ్చించారు. అయితే తుపాను ప్రభావంతో రైతులకు నష్టం వాటిల్లింది. ఎకరాకు 15 క్వింటాళ్ల వరకూ దిగుబడులు వస్తాయన్న ఆశాలపై వరుణుడు నీళ్లు చల్లాడు. కేవలం ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్లకే దిగబడులు పరిమితమయ్యాయి. అయితే గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర రైతులను గట్టెక్కించింది. క్వింటాలు రూ. 10 వేల వరకూ ధర పలకడంతో పెట్టుబడులు పోను కొంతమేరకు ఆదాయం చేకూరింది. అయితే ప్రస్తుత మార్కెట్‌లో గిట్టుబాటు క్వింటాలు రూ. 7 వేలు ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు విస్తీరణ బాగా పెరగడంతో మర్కెట్ ధరలు నిలకడగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందేమోనని అనుమాన వ్యక్తం చేస్తున్నారు.



రొద్దం మండలం బూచెర్ల వద్ద ఏపుగా పెరిగిన పత్తి పంట

పెనుకొండ నియోజకవర్గంలో పత్తి సాగు ఇలా..

మండలం	సాగు చేసిన ఎకరాలు
రొద్దం	1100
పెనుకొండ	250
పరిగి	150
సోమందేపల్లి	---
గోరంట్ల	---

గిట్టుబాటు ధర కల్పించాలి



ఎకరాకు రూ .15 వేల నుంచి రూ. 20 వేలు ఖర్చు చేసి మూడు ఎకరాల్లో పత్తి పంట సాగు చేశాను. వర్షాలు పడడంతో పైర్లు ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది వాతావరణం అనుకూలించి పత్తిలో ఆశించిన స్థాయిలో దిగబడులు వస్తాయని భావిస్తున్నా. అయితే ప్రభుత్వం పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.

– షఫీవుల్లా , రొద్దం

సలహాలు అందజేయాలి



ఈ ఏడాది పత్తి సాగుకు వాతావరణం అనూకులంగా ఉంది. నాకున్న 2.50 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశా. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేతలు వివిధ దశల్లో పత్తి పైరును పరిశీలించి అధిక దిగబడులు సాధించేందుకు సూచనలు, సలహాలు అందిస్తే బాగుంటుంది.

– అశ్వర్థప్ప పెద్దమంతూరు, రొద్దం మండలం

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిన వారితో వేణురెడ్డి

చిలమత్తూరు: హిందూపురం పట్టణంలోని 12వ వార్డుకు చెందిన టీడీపీ సానుభూతిపరులు ఆదివారం వాల్మీకి వెంకటేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరామ, నంద, శివ, అంజి, రామాంజి, రమేష్, అతావుల్లా, షఫీ, సుభాన్, రాము, రవి, ముస్తాక్, మంజు తదితరులకు వేణురెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది గడిచినా పేద ప్రజల కోసం ఏమీ చేయడం లేదని, ప్రజల అభివృద్ధి , సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమవుతుందని భావించి పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరాములు, చందు, సహేరాభాను, డిష్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జలసాధన సమితి సమావేశం

మడకశిర: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో సోమవారం ఉదయం 11 గంటలకు జలసాధన సమితి సమావేశం జరుగుతుందని మడకశిర నియోజకవర్గ జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి సోమ్‌కుమార్ తెలిపారు. అన్ని పార్టీల నాయకులు, రైతు, ప్రజా సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలనికోరారు.

చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలి



తూముకుంటలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

చిలమత్తూరు (హిందూపురం): మోసాల చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆమె హిందూపురం రూరల్ మండలంలోని గొల్లాపురం , తూముకుంట, సంతెబిదనూరు గ్రామాల్లో ≍బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ≍ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాల్ని ప్రజలకు వివరించారు. చంద్రబాబు అబద్ధపు హామీలతో ప్రతిసారి అధికారంలోకి వస్తున్నారని, మళ్లీ నమ్మితే రాష్ట్రాన్ని పూర్తిగా అమ్మేస్తారని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, జిల్లా కార్యదర్శులు గిరీష్‌కుమార్, తిప్పే రుద్రయ్య, విజయ్, సర్పంచ్ ఆనంద్, మల్లేష్, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కవితారెడ్డి, పార్టీ నాయకులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కోగిరలో 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ'



క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

రొద్దం: సీఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలు గమనించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కోగిర గ్రామ పంచాయతీలో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' క్యూఆర్ కోడ్‌ను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, ఎంపీపీ నాగమ్మ తిమ్మయ్య, నాయకులు అక్కులప్ప, చికల రవి, సి.నారాయణరెడ్డి, రామకృష్ణ, నరేంద్రరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, జయచంద్ర, ముత్యాలు, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు అగళిలో..

అగళి: మండల పరిధిలోని ఇనగలూరు, కోమరేపల్లి, మధూడి పంచాయతీల్లో సోమవారం 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

చంద్రబాబు పాలనలో 'మోసం గ్యారెంటీ'

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప



జీవీపాళ్యంలో మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఈరలక్కప్ప, మధుమతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

గుడిబండ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీలేవి అమలు చేయకపోవడంతో ప్రజలు బాధపడుతున్నారని, చంద్రబాబు పాలనలో మోసం గ్యారెంటీ అని మరోసారి రుజువైందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. ఆదివారం మండలంలోని పీసీ గిరి, దేవరహట్టి, కరికెర గ్రామాల్లో ≍బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ ≀ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు, ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ చంద్రబాబుది దగాకోరు పాలన అని, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలే జరుగుతున్నాయని, ప్రజలకు చేసిన మంచి ఏమీ లేదని విమర్శించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి...

అనంతరం మండల పరిధిలోని హెచ్‌ఆర్ హట్టి గ్రామానికి చెందిన కృష్ణమూర్తిగౌడు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షమ పథకాలు అందాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం ముగిసినా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంతరాజు, మండల పరిశీలకుడు లింగారెడ్డి , అమరాపురం మండల కన్వీనర్ త్రిలోక్, ఎంపీటీసీ రామన్న, సర్పంచ్ గౌరమ్మశివన్న, మాజీ సర్పంచ్ నారాయణప్ప, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, మండల వైఎస్సార్‌సీపీ కార్యదర్శి గుడ్డదహళ్లి నాగరాజు. జగదీష్, నాయకులు కరేగౌడు, సిద్దప్ప, రంగప్ప, రంగనాధ, కేషవమూర్తి, తిమ్మన్న, చెన్నప్ప, రంజిత్, బోరన్న, బోజేగౌడు, జంపన్న, చంద్రప్ప, గిరియప్ప, మహలింగప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏడాది గడచినా హామీలు అమలు చేయరా?

మడకశిరరూరల్: చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలను గ్రామస్థాయిలో ఇంటింటికీ వెళ్లి వివరించాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పిలుపు నిచ్చారు. బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జీవీ పాళ్యం పంచాయతీ కేంద్రంలో మండల కన్వీనర్ రామిరెడ్డి అధ్యక్షతన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు చేసిన మోసాలను జనంలోకి వెళ్లి అర్థమయ్యేలా వివరించాలన్నారు. గతంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే 90 శాతం హామీలను నెరవేర్చారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన 13 నెలలైనా వాటిని అమలు చేయలేదన్నారు. ఈ వంచనను ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. గ్రామ పంచాయతీ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి మధుమతిరెడ్డి మాట్లాడతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కూటమి నాయకుల అక్రమ కేసులు, దౌర్జన్యాలకు ఎవరు భయపడవద్దని, పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ విభాగం అధ్యక్షుడు రంగేగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణయాదవ్, ఎంపీపీ కవిత, తాలుకా, మండల కమిటీల విభాగం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు నరేష్‌రెడ్డి, తిప్పేస్వామి, కృష్ణారెడ్డి, మల్లికార్జున, మంజునాథ్, ముద్దారెడ్డి, చాంద్‌బాషా, మారుతీ, పూలమూర్తి, నారాయణప్ప, సికిందర్, హనుమంతు, రంగనాథ్, శివరాజు, లక్ష్మీనారాయణప్ప, సాహీనా బేగం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు మోసాలను వివరిద్దాం

మడకశిర: ముఖ్యమంత్రి చంద్రబాబు మోసాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను కూటమి ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ఆదివారం పట్టణంలోని 4, 5, 6, 17వార్డుల పరిధిలో పట్టణ కన్వీనర్ వాల్మీకి సతీష్‌కుమార్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జయరాజ్, పట్టణ వైఎస్సార్‌సీపీ కమిటీల సభ్యులు గోపి, అంజలి, మధుసూదన్, ఫణియాదవ్, కోఆప్షన్ సభ్యుడు ఫక్రుద్దీన్, వెంకటేశ్, నవీన్, ధను, నగేష్, నియోజకవర్గ పార్టీ విభాగాల అధ్యక్షులు మల్లికార్జునగౌడ్, సికిందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పీసీ గిరి గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప , నాయకులు



కరికెరలో బాబు ష్యూరిటీ మోసం- గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మడకశిరలో క్యూఆర్ కోడ్ విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

పెనుకొండ: క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం యూటీఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను రిటైర్డ్ హెచ్‌ఎం. రామాంజినేయులు స్మారకార్థం నిర్వహించారు. జీసీ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభమయ్యాయి.

సంక్షిప్త సమాచారం

సింగిల్ విండో అధ్యక్షులుగా ప్రమాణం

రొళ్ల/అగళి: మండల కేంద్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా దాసిరెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే అగళి మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో మండల సహకార సంఘం అధ్యక్షుడిగా కుమారస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఏడీసీసీ బ్యాంక్ చైర్మెన్ కేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పెనుకొండ: పట్టణంలోని ఎస్వీఆర్ ఆస్పత్రిలో న్యూరో వైద్యుడు లిఖిత్‌రామ్, ఆస్పత్రి ఇన్‌చార్జ్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. 250 మంది రోగులకు వైద్యసేవలందించారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

లేపాక్షి: రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని హిందూపురం డీఎస్పీ కేవీ మహేష్ సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. వినాయక చవితి పండుగ నేపథ్యంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ జనార్దన్, ఎస్‌ఐ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఏఎస్‌ఐకి సన్మానం

రొళ్ల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న బి.చిన్నబాలాజీకి ఎస్‌ఐగా పదోన్నతి లభించింది. అన్నమయ్య జిల్లాకు పదోన్నతిపై ఎస్‌ఐగా బదిలీ చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో ఆదివారం స్థానిక ఎస్‌ఐ వీరాంజనేయులతో పాటు పోలీస్ సిబ్బంది బి.చిన్నబాలాజీని ఘనంగా సత్కరించారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

రొళ్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షేక్షావలి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో విన్నవించుకోవాలని సూచించారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు విధిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



అలంకరణలో అభయాంజనేయస్వామి

పరిగి: మండలంలోని పెద్దిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే స్వామి వారి విగ్రహం వద్ద ప్రత్యేక హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

వార్డు సభ్యురాలి మృతి



లక్ష్మిదేవి (ఫైల్)

రొద్దం: మండల కేంద్రంలోని 11వ వార్డు సభ్యులురాలు, హమాలీ శ్రీనివాసులు భార్య లక్ష్మీదేవి (40) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించారు.

చెన్నమ్మ మృతిపై అనుమానాలు



చెన్నమ్మ (ఫైల్)

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని కోనాపురంలో బోయ చెన్నమ్మ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 16న పశువులు తోలుకు వెళ్లి గ్రామ శివార్లలో నీటి కుంటలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భావించారు. సమీపంలోని మొక్కజొన్న తోట వద్దకు వెళ్లిన పశువులను తోలుకు రావడానికి వెళ్లిన చెన్నమ్మ అనంతరం కనిపించలేదని, ఆమె మొక్కజొన్న పంటకు అమర్చిన విద్యుత్ వైర్లకు బలైనట్లు పలువురు అనుమానిస్తున్నారు. దీనిపై లోతుగా విచారిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయంటున్నారు.

మాజీ సైనికులకు సన్మానం

పావగడ: భారత్–పాకిస్థాన్ మధ్య 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ధైర్య సాహసాలను ప్రదర్శించి పాకిస్థాన్ సైన్యాన్ని చిత్తుగా ఓడించి విజయభేరి మోగించిన కార్గిల్ యుద్ధ వీరులు చిరస్మరణీయులని, వారి గెలుపు భావితరాలకు ఆదర్శనీయమని స్థానిక తాలూకా బీజేపీ అధ్యక్షుడు అశోక్ కొనియాడారు. స్థానిక అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన కార్గిల్ విజయ దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు విద్య దశలోనే వీర సైనికుల పోరాట పటిమ గురించి తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా తాలూకాకు చెందిన మాజీ సైనికులు హనుమప్ప, మైలారప్ప, ఉమేశ్, వేణులను ఘనంగా సన్మానించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేస్తున్న 'కూటమి'



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్

పెనుకొండ: ఉద్యోగ, ఉపాధ్యాయులను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్‌కుమార్ విమర్శించారు. పట్టణంలోని ఎంఎస్ఆర్ రెసిడెన్సిలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి స్టడీ సర్కిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు పూర్తయినా 12వ పీఆర్‌సీని అమలు చేయలేదని, పెండింగ్‌లో ఉన్న డీఏలను, ఇతర ఆర్థిక బకాయిలు చెల్లించలేదన్నారు. ఇది ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమేనన్నారు.